జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

సోమవారం 29-9-2025 పేజీలు : 15

జగిత్యాల, సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి

జగిత్యాల జిల్లాలో వీధి కుక్కలు చిన్నారులపై, వృద్ధులపై, వాహనదారులపై దాడులు చేసి కరవడంతో తీవ్ర భయాందోళనలకు గురౌవుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాలిటీలతో పాటు 20 మండలాలు ఉన్నాయి. ప్రతిరోజు వృద్ధులు మహిళలు పాఠశాల విద్యార్థులు వాహనదారులు కుక్కలతో సహవాసం చేస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలకు వెళ్ళుతున్న విద్యార్థులపై రాత్రివేళలో వాహనదారులపై రోడ్డు వెంట నడుస్తున్న మనుష్యులపై కుక్కలు వెంటపడి తరుముకుంటూ గాయపరచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడ, కృష్ణ నగర్ బస్టాండ్ జంబిగద్దె విద్యానగర్ పురానిపేట్ ధరూర్ క్యాంపు, ఖిలాగడ్డ, సంతోష్ నగర్ తో పాటు తదితర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా కుక్కలు ఉంటూ రాత్రి వేళలో మధ్యాహ్నం వేళలో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్ళుతున్న వారిపై వాహనదారులపై ఒకేసారి దాడులు చేయడంతో తీవ్రగాయాల పాలవుతున్నారు.

మిగతా 6లో...

- ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న జనం
- రోజురోజుకు పెరిగిపోతున్న వీధి కుక్కలు
- చిన్నారులపై దాడులు రాత్రివేళలో బయటకు వెళ్లాలంటే భయం భయం
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు





# వీధి కుక్కలతో భయం.. భయం

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

రూ. 12 కోట్లతో దూళికట్ట నుండి ర్యాకల్ దేవుపల్లి వరకు నూతన డబల్ రోడ్డు శంకుస్థాపన..

గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుంది..- గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతన బి.టి రోడ్ల సదుపాయం..

అభివృద్ధి, సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధి.. - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28: ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో రూ. 29 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసి అనంతరం రూ. 12 కోట్ల నిధులతో దూళికట్ట నుండి ముప్పిటితోట మీదుగా ర్యాకల్ దేవుపల్లి గ్రామం వరకు

మిగతా 12లో...



2

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు విజయం సాధిస్తాం

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు విజయం సాధిస్తాం

**కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉంది**

**కొంతమంది అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారు**

**బతుకమ్మ చీరల కోసం బిఆర్ఎస్ ధర్నా చేయడం సిగ్గుచేటు**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించి తీరుతుందని అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏదో ఒక విధంగా లాభం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మేలు జరిగేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి మోసకాకుండా ప్రజల నెత్తిపై మోయలేనంత అప్పుల భారం మోపిందని విమర్శించారు. 2014 లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నో ఆటు పోట్లు ఎదురుకొన్నామని ఆనాటి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా అరెస్టులు నిర్బంధాలను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీని కరీంనగర్ లో పార్టీ బలోపేతం కోసం కృషి చేశామనీ 2020 జనవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నో ప్రలోభాల మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పోటీ చేశారని ఆర్టీసి సమ్మెలో కార్మికులకు మద్దతుగా పోరాటం చేశానని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఒకవైపు నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీకి మతతత్వ బిజెపి పార్టీకి వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతూనే పార్టీని బలోపేతం చేశామని నరేందర్ రెడ్డి అన్నారు.ఆనాడు మేము ధర్నా చేసి ఆనాటి ప్రభుత్వం తీసుకపోయినా పరిష్కారం కాని సమస్యలను ఇప్పుడు మేము పరిష్కరిస్తున్నామని సు డా చైర్మన్ గా కరీంనగర్ నియోజకవర్గంతో పాటు సుడా పరిధిలో ఉన్న అన్ని నియోజక వర్గాలకు నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇప్పటికే పది హేను కోట్ల రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టామని రాబోయే రోజుల్లో మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు ఎమ్మెల్యేల సహకారంతో కరీంనగర్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం వదిలిపెట్టిన పెండింగు పనులన్నీ మరియు పలు కూడళ్లు సుందరీకరణ చేస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జిడి రమేష్,దండి రవీందర్,అనిల్ కుమార్,కుర్ర పోచయ్య,పెద్దిగారి తిరుపతి,షభానా మహమ్మద్,ముల్కల కవిత,ఊరడి లత,అస్తపురం తిరుమల,తోట అంజన్న,లింగ మూర్తి, బషీర్,జ్యోతి రెడ్డి, రాజ్కుమార్,వెంకట్ రెడ్డి,పర్వతం మల్లేశం,ఆంజనేయులు,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువతే కీలక పాత్ర

**సుద్దాలలో దొబ్బల స్వామి స్మారకా మండల స్థాయి వాలీబాల్ పోటీలు**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**



**కొనరావుపేట: సెప్టెంబర్.28(ప్రజా జ్యోతి)** నేటి యువత డ్రగ్స్ కు గంజాయికి దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన నిర్మించాలని కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు కొనరవుపేట మండలం సుద్దాల గ్రామం లో దొబ్బల స్వామీ స్మరాక మండల స్థాయి వాలిబాల్ పోటీల్లో నేటి యువత రేపటి భవిత అని అలాంటి యువత దేశా నిర్మాతలు గా ఎదగలని గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దిని వల్ల వీరి మీద ఆధారపడిన కుటుంబాలను వీధి పాలు చేస్తున్నారని అన్నారు, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత యువత మీదే ఉందని అన్నారు క్రీడల ద్వారా మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందని అన్నారు గ్రామంలో తన తండ్రి దొబ్బల స్వామి స్మారక వాలీబాల్ టోర్నమెంట్ ను వారి కుమారులు ,నిర్వహించడం అభినందనీయమని అన్నారు అనంతరం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వాహకులు దొబ్బల ప్రవీణ్ మాట్లాడుతూ మా నాన్న దొబ్బల స్వామి స్మారకర్థంగా టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందని మన నాన్న కూడా సామాజిక సేవలో ముందు ఉంటూ అనేక సమస్యలను పరిష్కారించిన వ్యక్తి అని అన్నారు ఈ టోర్నమెంట్ ను నిర్వహించమని దీనికి మండల వ్యాప్తంగా 20 టీములు రావడం జరిగిందని హోరాహోరీగా జరిగినటువంటి టోర్నమెంట్లో మొదటి విజేతగా సుద్దాల నిలిచిందని రెండవ విజేత మామిడిపల్లి జట్టు నిలిచిందని తెలిపారు ఎట్టి టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్,కర్రోళ్ల భాస్కర్, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి ,మాజీ విద్యా కమిటీ పాఠశాల చైర్మన్ ఎర్రవెల్లి విజయ్ కుమార్, కచ్చకాయల మహేష్, పర్షరం రాకేష్, అన్వేష్,అంజయ్య, అవురం సురేష్ ,మాసం జనార్ధన్, నీరటి రవి, నరేష్ ,ప్రశాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ కార్యకర్తకు నివాళులర్పించిన జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి రాజయ్య ఇటీవల గుండెపోటుతో మరణించిన రాజయ్య దశదినకర్మకు హాజరుహై నివాళులు అర్పించారు .రాజయ్య మరణంతో టిఆర్ఎస్ పార్టీ మంచి కార్యకర్తను కోల్పోయిందని సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అందే సుభాష్ మాట్లాడుతూ రాజయ్య మరణం పార్టీకి వారి కుటుంబానికి తీరంలోటని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు ఫ్యాక్స్ చైర్మన్ గుండార కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిపేట చెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, ఎలగందుల నరసింహులు మామిళ్ల తిరుపతి రమేష్ కోలా నరసయ్య పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుటుంబ విలువల పరిరక్షణకు

# హిందువులు నడుం బిగించాలి



**కోనరావుపేట: సెప్టెంబర్.28(ప్రజా జ్యోతి)**

కుటుంబ విలువల పరిరక్షణకు ప్రతి హిందువు నడుము బిగించాలనీ శ్రీ ఎలిగేటి వంశీ కృష్ణ జీ అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మర్తనపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోలనూర్ కళ్యాణ మండపం లో విజయదశమి ఉత్సవం జరిగింది. వ్యక్తిత్వ నిర్మాణానికి, దేశ నిర్మాణానికి కుటుంబమే ఆధారమని ఆయన వివరించారు.ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ జిల్లా సహ శారీరక్ ప్రముఖ్ ఎలిగేటి వంశీ కృష్ణ జీ మాట్లాడుతూ 1925 లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర సహ శారీరక్ ప్రముఖ్ బొల్లు. మల్లేశం జీ, ఉపమండల ప్రముఖ్ ఎనగంటి. ప్రశాంత్ జీ మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి కార్మికుల వేతనాలు చెల్లించాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు**

**వేములవాడ, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):**



గ్రామపంచాయతి కార్మికుల వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. వేములవాడ అర్బన్, నారాయణ కాలనీలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో కడారి రాములు మాట్లాడుతూ గ్రామపంచాయతి కార్మికులకు 3నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలు నేపథ్యంలో కార్మికుల అవసరాలు గ్రహించాలని తెలిపారు. ప్రతి కార్మికునికి సమాన పనికి సమాన వేతనం అన్న రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారంగా కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాదం భీమా సౌకర్యం 25లక్షలు, గ్రామాపంచాయతిలో వున్న ట్రాక్టర్లు, వాహనాలకు ఇన్సూరెన్స్, హెల్త్ కార్డు లు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ దుద్రపెల్లి రవీందర్, ఈసరి దేవన్న, దుద్రపెల్లి లక్ష్మన్, మాన్వాడ పరమేశ్వర్, కురుమ. గుండయ్య, నేరెళ్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో అక్టోబర్ 5న అలాయ్ బలాయ్

**సామాజిక సమరసత వేదిక కన్వీనర్ క్యాతం**



**గోదావరిఖని , సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)**
గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్ లో అక్టోబర్ 5న అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టినట్లు సామాజిక సమరసత ఐక్యవేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపారు.ఆదివారం గోదావరిఖని మేదరి సంఘ భవనంలో సామాజిక ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ 13సంత్సరాలుగా దసరా సందర్భంగా నిర్వహిస్తున్న అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,దసరా పండుగ రోజు పాలపిట్టను చూడడం,జమ్మి ఆకులు ఒకరికి ఒకరు ఇచ్చుకుంటు అలాయ్ బలాయ్ తీసుకోవటం సాంప్రదాయంగా వస్తుందని, అస్పృశ్యత, అంటరానితనం అనే సామాజిక వివక్షతలను రూపుమాపడమే అలాయ్ బలాయ్ ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని రమణ విజ్ఞప్తి చేశారు.

**అలాయ్ బలాయ్ ఆహ్వానసమితి అధ్యక్షులుగా రాయమల్లు**
ఆహ్వాన సమితి అధ్యక్షులుగా బండారి రాయమల్లును ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఆహ్వాన సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా కోడూరి రమేష్,మాదారపు వెంకట్రావు,నట రాజశేఖర్,రాజయ్య,బొంకురి మధు,పాతుపెల్లి రవి యాదవ్,వంగ శ్రీనివాస్,రాంటెంకి శ్రీనివాస్,బూడిద మహేందర్,దుబాసి బొందయ్య,కార్యదర్శులుగా రెడ్డి భాస్కర్ కుర్మ శ్రీనివాస్,అరెకటిక రాము,అంశాల వీరేశం,దండు మల్లేష్,జక్కుల నారాయణ,బెస్త రాజలింగం,సోగాల వెంకటి,రెల్లి భూలోకం, రాగుల రవీందర్ తో పాటు కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వరశర్మ, ముస్కుల భాస్కర్ రెడ్డి,రఘుసింగ్,వైష్ణవ నరేష్,మాలెంమధు, ఎన్మగాండ్ల మదునయ్య,తిరుపెల్లి ఐలయ్య,నాగరాజు మేరు, తూర్పటి సమ్మయ్య,బుక్క వెంకన్న,కుర్మ సాంబయ్య,సార్ల తిరుపతి,కోయ సమ్మన్న లను ఎన్నుకున్నారు.

## అమ్మ వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది



**కొనరావుపేట: సెప్టెంబర్.28(ప్రజా జ్యోతి)**
కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో శరన్నవరాత్రుల సందర్భంగా నెలకొల్పిన దుర్గ మాత అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ప్యాక్స్ చైర్మన్ బండ నరసయ్య మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే దంపతులు



**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**
అనాథ పిల్లలకు అండగా నిలుస్తున్నారు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, దీవెన దంపతులు. ఎవరూ లేరని అధైర్య పడవద్దని అన్నింటికీ తాము అండగా ఉన్నామని ధైర్యం చెబుతున్నారు. ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా మాజీ ఎమ్మెల్యే తన స్వగృహంలో బతుకమ్మ పండుగ సందర్భంగా వారికి బట్టలు పెట్టి తన వంతు సహాయం చేసి, అనాథ పిల్లలతో కలిసి రవి శంకర్, దీవెన దంపతులు భోజనం చేశారు.గతంలో చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ళ సమత, మమతలు తల్లిదండ్రులు చనిపోవడంతో అనాథలుగామారారు.ఉండటానికి ఇల్లు లేదు.టెంటు క్రింద ఉండటంతో చెలించిపోయిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తను 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి ఎన్నారైల సహకారంతో 15లక్షలు జమచేసి వారికి అందించారు.అంతే కాకుండా పెద్ద అమ్మాయికి మొగ్దుంపూర్ గురుకుల పాఠశాలలో ఉపాధి,ముగ్దుంపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇల్లు ప్రభుత్వం తరపున ఇచ్చారు.చిన్న అమ్మాయి చదువుకోవడానికి కస్తూర్బా విద్యాలయంలో సీటు ఇప్పించారు.పెళ్ళికూడా దగ్గర ఉండి జరిపిస్తామని హామీ ఇచ్చారు. మూడు సంవత్సరాల క్రితం కెల్లేటి మానస తల్లిదండ్రులు అనారోగ్యంతో చనిపోగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గతంలో మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం ఏరడుపల్లి గ్రామానికి చెందిన తల్లిదండ్రులు చనిపోయి అనాథలుగా మారారని సోషల్ మీడియాలో చూసి చలించిపోయి సుంకె రవిశంకర్ తనవంతు 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. రవిశంకర్ పిలుపునందుకొని అమెరికాలో ఉంటున్న ఎన్ ఆర్ ఐ కుటుంబం పంజాల నరేష్-మధుప్రియలు వాళ్ళ వంతు రు. 50,000రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ, యు ఎస్ ఏ లో ఉన్న మిగితా ఎన్ ఆర్ ఐ ల ద్వారా రు. 4,50,000 జమ చేసారు.సోషల్ మీడియాలో సుంకె రవిశంకర్ పిలుపుతో,పిల్లలపై మానవతా దృక్పథంతో 5 లక్షల రూపాయలు జమచేసి పంపించారు. మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ చేతుల మీదుగా శంకరపట్నం మండలం ఏరడు పల్లి కి చెందిన అభినయ,ఆలయ లకు అందించారు.చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన కొమ్ము నవదీప్ తల్లిదండ్రులు అనారోగ్యంతో చనిపోగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వీరికి బట్టలు పెట్టి, వారితో కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కుటుంబ సభ్యులు భోజనం చేసారు.



# సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**ఫ్యాక్స్ చైర్మన్ రామగిరి సుధీర్ రావు**




**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ సహకార సంఘంలో ఆదివారం రోజు సింగల్ విండో అధ్యక్షులు రామగిరి సుధీర్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటి నాలుగు 2025 నుంచి 15 9 2025 వరకు గల ఆదాయ వ్యయాలను ఆడిట్ కాబడిన నివేదికను సంఘ కార్యదర్శి కొండ శశిధర్ గౌడ్ సభ్యులకు చదివి వినిపించారు .ఈ ఆర్థిక సంవత్సరం 87 లక్షల దీర్ఘకాలిక రుణాలు సభ్యులకు అందజేశారు, మరియు స్వల్పకాలిక రుణాలు అందజేశాం .329 టన్నుల యూరియాను సహకార సొసైటీ పరిధిలోని వివిధ గ్రామాలకు అందజేశామ న్నారు. 2024 25 ఆర్థిక సంవత్సరము ఏ గ్రూప్లో ఉందని సంగం లాభాల బాటలో ఉందని సంఘంలోని గ్రామాలలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందజే చేస్తామని చైర్మన్ అన్నారు. కానీ ప్రభుత్వం సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయాలని రైతుల తీవ్ర అసౌకర్యాన్ని గుర్తు గురవుతున్న విషయాన్ని సభ్యులందరూ ముక్తకంఠంతో ఆందోళన వ్యక్తం చేశారు .ప్రభుత్వము చొరవ తీసుకొని సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్ ను యధావిధిగా పెట్టాలని సభ్యులు ఏకవాక్య తీర్మానాన్ని కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టారు. దానికి సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి సభ్యులందరికీ ఏకవాక్య ఆమోద తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వాన్ని తొందరలో మరికొన్ని కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలని టి స్కబ్ చైర్మన్ రవీందర్రావు ద్వారా చొరవ చూపి మంత్రి శ్రీధర్ బాబును ,తుమ్మల నాగేశ్వర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తామని అన్నారు నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకార సంఘాలను బలోపేతం చేసి చేశాడని రైతులు గుర్తు చేస్తూ నేడు రేవంత్ రెడ్డి సహకార సంఘాలను నిర్వీర్యం చేసే విధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించకపోవడం తో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ సహకార సంఘాల అభ్యున్నతికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించే విధంగా చూడాలని రైతులు విజ్ఞప్తి చేశారు.ప్రతి రైతు సకాలంలో కల్పకాలిక వడ్డీలను రుణాలను చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని పెంజర్ల నారాయణ సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి ,సంఘ డైరెక్టర్లు గుర్రాల సత్తిరెడ్డి ,పెంజర్ల నారాయణ ,రాయవేలి లక్ష్మణ్, గుగులోత్ నరహరి, మాలోత్ శ్రీరామ్, కొంపల్లి కళావతి, సభ్యులు చంద్రారెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,భీమయ్య, సీత్య నాయక్, కొండ పరశురామ్ ,అక్కాపురం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కన్స్యూమర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా తొగరి కరుణాకర్

**వేములవాడ, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా తొగరి కరుణాకర్ ను ఆదివారంఅడహాక్ కమిటీ సభ్యులు వేములవాడ కేంద్రంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లు, బట్టల దుకాణాలు, వాహనాల షో రూమ్ లు, ఇతరత్రా వ్యాపారాలు చేసేవారు ఆఫర్ల పేరుతో ప్రజలకు కల్తీ వస్తువులు అమ్ముతున్నారని, డిస్కౌంట్లు ఇస్తున్నామని ప్రజలను దోచుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సూపర్ మార్కెట్లపై, బట్టల దుకాణాలపై వినియోగ దారుల ఫోరంలో కేసులు వేయడం జరుగుతుందనీ తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జిల్లా కమిటీలు, నియోజకవర్గ స్థాయిలో కమిటీల నియామకాలు చేస్తామని పేర్కొన్నారు. కొందరు వ్యాపారులు ఆఫర్ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని,



కొద్దిరోజుల్లోనే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ సభ్యులను ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సయ్యద్ షబ్బీర్, మహమ్మద్ అబ్దుల్ సలీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిమ్మశెట్టి రాజు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలుగా కనికరపు శ్రీనివాస్, పంపరి నాగరాజు, కోశాధికారిగా నందగిరి చంద్రశేఖర్, న్యాయ సలహాదారులుగా మారుపాక నాగార్జున, ముత్యం రాము, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రామతీర్థం కృష్ణవేణి, చింత పూర్ణిమ దేవి, గుడిసె ప్రవీణ్, లను అధ్యక్షులు కరుణాకర్ నియమించారు. సామజిక కార్యకర్తలు, సమాజసేవ చేయాలనుకునే, యువతి యువకులు మా వినియోగదారుల సంక్షేమ సంఘంలో చేరాలని పిలుపునిచ్చారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున భక్తుల ప్రత్యేక పూజలు

## సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు

**చిగురుమామిడి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి)** కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుత ున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపేతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ



సహకారాలు అందించాలని కోరారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్ధిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్,పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

# ఆస్ట్రియా దేశంలో బతుకమ్మ సంబరాలు




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి)** ఆస్ట్రియా దేశ రాజధాని వియన్నా నగరంలో తెలుగు సంగం ఆస్ట్రియా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ మహిళలు సంప్రదాయ వేషధారణలో, తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ పూల సోయగం, సాంప్రదాయ గీతాల మాధుర్యం, ఆటల సందడితో వేదికను తెలంగాణ ఊరితనంతో నింపేశారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో పండుగ మరింత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి భారత రాయబార కార్యాలయం ఐఎఫ్ఎస్ అధికారి నిధి ధిమన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశాల్లో నూ భారతీయులు తమ మూలాలను మరువకుండా పండుగలు ఘనంగా జరుపుకోవడం నిజంగా అభినందనీయమని, ఇది తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాజుల పండుగను కూడా ప్రత్యేకంగా జరిపారు. పూల వాసన, పాటల మాధుర్యం, భక్తి, ఉత్సాహం అన్ని కలసి ఆస్ట్రియాలో బతుకమ్మ సంబరాలను మరపురాని జ్ఞాపకంగా నిలిపాయి. బతుకమ్మ పూల పండుగ కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాక, మన సంస్కృతిని, మన మూలాలను ఎక్కడ ఉన్నా మనతోనే ఉంటాయని గుర్తు చేసే ఆధ్యాత్మిక చిహ్నమని ప్రవాస భారతీయులు సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు(సోమవారం) ప్రజావాణి రద్దు

## అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి)** జిల్లాలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందనే వాతావరణ శాఖ సూచనలు, జిల్లాలోని పలు చోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్న సంద ర్భంగా ప్రజావాణి కార్యక్ర మం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు గమనించి ప్రజావాణికి రావద్దని సూచించారు.



# ఘనంగా ఖాతిమ్-ఉన్-నబీయన్ ఆధ్యాత్మిక సభ




**వేములవాడ, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని హరిహర ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఖాతిమ్–ఉన్–నబువ్వత్ (ప్రవక్తత్వం యొక్క తుదిదశ) అంశంపై ఆదివారం జల్సా తహాఫుజ్–ఏ–ఇమాన్ వ ఖాతిమ్–అన్–నబీయాన్ ఆధ్వర్యంలో "ఖాతిమ్–ఉన్–నబీయాన్" ఆధ్యాత్మిక సభ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హజ్రత్ ముఫ్తీ అబ్దుల్ కవీ ఉమర్ హసానీ సాహెబ్ హాజరై, విలువైన ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ "ఖాతిమ్–ఉన్–నబీయాన్" అనేది హజ్రత్ మహ్మద్ ముస్తఫా యొక్క అత్యున్నత బిరుదు అని, ఆయన ప్రవక్తల పరంపరలో చివరి ప్రవక్తగా ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించినట్లు గుర్తు చేశారు. ప్రవక్త మహ్మద్ తరువాత ఎవరూ ప్రవక్తలు కాదని స్పష్టంగా తెలియజేస్తూ, ఈ విశ్వాసాన్ని కాపాడుకోవడం ప్రతి ముస్లింకి ధర్మబాధ్యత అని అన్నారు.ముఫ్తీ సాహెబ్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆధునిక కాలంలో ఇమాన్‌లో దృఢంగా నిలవాలని, సమాజంలో శాంతి, ఐక్యత, ప్రేమ విలువలను పంచాలని సూచించారు. ప్రవక్త చూపిన సత్యమార్గంలో నడిస్తేనే ప్రపంచంలో న్యాయం, సమానత్వం నెలకొంటుందని పిలుపునిచ్చారు.సభ చివర్లో ప్రవక్త మహ్మద్ పట్ల ప్రేమాభివందనాలతో ప్రత్యేక దువా (ప్రార్థన) నిర్వహించగా, మొత్తం వాతావరణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ముస్లిం అధ్యక్షుడు మొహమ్మద్ అక్రం, మత పెద్దలు అంజద్ పాషా, షేక్ ఇమామ్, మొహమ్మద్ బషీర్, నవాబ్ ఖాన్, సర్వర్ పాషా, ,ఇఫ్తేఖార్ హుస్సేన్, అబ్దుల్ రజాక్,సయ్యద్ సాబీర్, షేక్ ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న అన్నదాన ట్రస్టుకు విరాళం

**వేములవాడ, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ వాస్తవ్యులు కొమురవెల్లి అశోక్,అనిత దంపతులు దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వారు అన్నదాన ట్రస్టుకు విరాళంగా 86, 620 రూపాయిలు పర్యవేక్షకులు గౌరిబట్ల శ్రీనివాస్ శర్మకు అందజేశారు. వారి వెంట రికార్డ్ అసిస్టెంట్ రుద్ర సమీర ఉన్నారు.

## మాన్‌కి బాత్ ప్రోగ్రాంను రాచర్ల గొల్లపల్లిలో బిజెపి కార్యకర్తలు తిలకించారు



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలోని రాచర్ల గొల్లపల్లిలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ ఆధ్వర్యంలో 126వ మూన్కి బాత్ ప్రోగ్రాం ను తిలకించారు .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడిన విషయాలను ప్రజల్లోకి తీసుకుపోతామని గొర్రె మల్లేష్, వంగల దేవయ్య ,సాగ శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సాగా లక్ష్మణ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**మల్లాపూర్ సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి:**
మహాత్మా గాంధీ చూపించిన సేవే మార్గం ఈ దేశానికి అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు అలవార్చుకోవాలని కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి అన్నారు.అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ పిసిసి సేవాదళ్ విభాగంరాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువాడి నర్సింగరావు రాష్ట్ర సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం పుంద్ర శ్రీనివాస్ రెడ్డి,కోటగిరి ఆనంద్ గౌడ్,నర్సయ్య, ఎర్ర భూమయ్య,మగ్రిపెల్లి మల్లయ్య,సరికేల మహిపాల్,సిరిపురం రవీందర్, బండారి రమేష్,జెటోత్ రాజేష్,రామ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మహారాజ దుర్గా సేవ సమితి వారి ఆధ్వర్యంలో పత్రోత్సవం

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్28, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని కరింనగర్ రోడ్ లో వాసవి ఫంక్షన్ హాల్ లో దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహారాజ దుర్గా సేవ సమితి వారి ఆధ్వర్యంలో నెలకొలిపిన అమ్మవారి వద్ద భవానిలచే బిల్వ పత్రాలచే అమ్మవారికి ఘనంగా పత్రోత్సవం ను పూలోత్సవంని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దీక్ష భవానిలతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ జయంతి




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి)**
పట్టణంలోని 36 వార్డులో భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ 11 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రివర్యులు టీ.జీవన్ రెడ్డి ,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. మన దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహానుభావులు వీరిలో ఎప్పటికీ గుర్తుండిపోయే మహనీయులు భగత్ సింగ్ ఆయన పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది. ఆయన ఆశయాలు ఆలోచనలు ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు మన భగత్ సింగ్.23 ఏళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడి తన ప్రాణాలను అర్పించిన ధైర్యశీలి భగత్ సింగ్ సరిగ్గా 1931 భగత్ సింగ్‌తోపాటు విప్లవకారులు సుఖ్ దేవ్ఈ కార్యక్రమంలో, భగత్ సింగ్ యువసేన సభ్యులు, నాయకులు,తదితరులు ఉన్నారు.

# హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్



**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):**
హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్.ఎస్.ఎస్ కృషి చేస్తుందని ఆర్.ఎస్.ఎస్ కరీనగర్ జిల్లా సహకార్యవాహ్ ఉచ్చిడి పద్మారెడ్డి పేర్కొన్నారు. ఆర్.ఎస్.ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్.ఎస్.ఎస్ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుర్రం ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.ముఖ్య వక్త ఉచ్చిడి పద్మా రెడ్డి మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తుందని అన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి ఉపమండల పరిదిలోని అన్ని గ్రామాల నుండి 51 మంది గణవేశదారి స్వయంసేవకులు, 1 బాల స్వయం సేవక్, ముగ్గురు మహిళలు, 40 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఆశ్వయుజ షష్టి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

**జగిత్యాలటౌన్,సెప్టెంబర్28,ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్నశ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో 2025 సెప్టెంబర్ 28 ఆదివారం (భానువాసరే) ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం షష్టి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను నిర్వహించారు ఈ కార్యక్రమంలోసూర్యభగవానుని విశిష్టత ను ఆలయ అర్చకులు శ్రీహరి వివరిస్తూ ఆదివారంసూర్యభగవానుని ప్రత్యేకదినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడంవల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉందిఅష్టమిపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమములో ఫౌండర్



చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, భారతాల రాజసాగర్, రాజేష్, సత్యనారాయణ, నాయిని విద్యాసాగర్ రావు, సాయి కృష్ణ, ప్రవీణ్, డాక్టర్ ధనుంజయ, శ్రీ శైలం,అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ అలంకారంలో దర్శనం ఇచ్చిన సువర్ణ దుర్గ అమ్మవారు

**జగిత్యాలటౌన్, సెప్టెంబర్28,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టంములోని దరూర్ కోదండ రామాలయం కళ్యాణ వేదిక ప్రాణగణంలో నెలకొలిపిన దుర్గా అమ్మవారికి భక్తులచే ఘనంగా శాకాంబరీ సేవను నిర్వహించారు ఈ శాకాంబరీ విశిష్టతను సువర్ణ దుర్గ సేవ సమితి సభ్యుడు అమ్మవారి విగ్రహాన్ని తయారు చేసిన బొద్దున రాంగోపాల్ వివరిస్తూ శాకాంబరీ అలంకారం అంటే దుర్గమ్మవారు వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకులతో అలంకరించబడే ఒక విశిష్టమైన అలంకారం ఈ అలంకారాన్ని ఈ దసరా నవరాత్రుల లో ఒక్కరోజు చేస్తాము ఇలా శాకాంబరీ దేవి అలంకారం చేసుకోవడం ఇలా భక్తులకు దర్శనము ఇవ్వడము అమ్మకి చాలా ఇష్టం శాకాంబరీ అలంకారం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఆహారకారుల రూపం దుర్గమ్మవారు శాకాంబరీ దేవిగా రూపం దాల్చి, భూమి మీద కరువును పోగొట్టి, మానవాళికి ఆహారాన్ని అందించే రూపంగా ఈ అలంకారంలో కనిపిస్తారు అందుకే ఈ నవరాత్రుల లో ఒకరోజు ఈ విధంగా అలంకారం చేస్తాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన ప్రతీ ఒక్కరికీ మా సువర్ణ దుర్గా సేవ సమితి పక్షాన ధన్యవాదాలు అని అన్నారు ఈ సువర్ణ దుర్గా అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రతి ఒక్కరికిఉండాలనివేడుకుంటున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ,భవానీ లు మాతలు పాల్గొన్నారు

## యువతకు స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణ మోచి బజార్లో భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ అతి పిన్న వయసులో దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. వెంట నాయకులు అడువాల లక్ష్మణ్,అరవింద్, భాను తేజ, అఖిలేష్,మారుతి,విశాల్ సందీప్ గట్ల శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కలతో భయం.. భయం

**ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్న జనం**

**రోజురోజుకు పెరిగిపోతున్న వీధి కుక్కలు**

**చిన్నారులపై దాడులు రాత్రివేళలో బయటకు వెళ్లాలంటే భయం భయం**

**ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని అధికారులు**



**జగిత్యాల, సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి**
జగిత్యాల జిల్లాలో వీధి కుక్కలు చిన్నారులపై, వృద్ధులపై, వాహనదారులపై దాడులు చేసి కరవడంతో తీవ్ర భయాందోళనలకు గురౌవుతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల, మెట్పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాలిటీలతో పాటు 20 మండలాలు ఉన్నాయి. ప్రతిరోజు వృద్ధులు మహిళలు పాఠశాల విద్యార్థులు వాహనదారులు కుక్కలతో సహవాసం చేస్తున్నారు. ప్రతిరోజు పాఠశాలకు వెళుతున్న విద్యార్థులపై రాత్రివేళలో వాహనదారులపై రోడ్డు వెంట నడుస్తున్న మనుష్యులపై కుక్కలు వెంటపడి తరుముకుంటూ గాయపరచడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జగిత్యాల పట్టణంలోని పోచమ్మవాడ, కృష్ణ నగర్ బస్టాండ్ జంబిగద్దె విద్యానగర్ పురానిపేట్ ధరూర్ క్యాంపు, ఖిలాగడ్డ, సంతోష్ నగర్ తో పాటు తదితర ప్రాంతాలలో గుంపులు గుంపులుగా కుక్కలు ఉంటూ రాత్రి వేళలో మధ్యాహ్నం వేళలో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్ళుతున్న వారిపై వాహనదారులపై ఒకేసారి దాడులు చేయడంతో తీవ్రగాయాల పాలవుతున్నారు.వీధి కుక్కలు చిన్నారులపై, వృద్ధులపై, వాహనదారులపై దాడులు చేసి కరవడంతో తీవ్ర భయాందోళనలకు గురౌవుతున్నారు. రాత్రిళ్లు ఇబ్బందులు జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఇదే కుక్కల,బెడద ఉద్యోగులు చిన్న చిన్న వ్యాపారస్తులు, వ్యాపారాలు ముగించుకొని ఇండ్లకు వెళ్లే సమయంలో కుక్కలు ఎక్కడ మీద పడుతాయో వెళుతున్నట్లు పలువురు భయం భయంగా ఇంటికి పేర్కొంటున్నారు. అంతేకాకుండా పలు వీధుల్లో పిచ్చి కుక్కలు తిరుగుతూ ఒంటరిగా వెళుతున్న వారిపై దాడులు చేసి కరవడంతో వైద్య చికిత్సలు చేసుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. కుక్కల నివారణకై పట్టణంలో షెడ్ ఏర్పాటు వేసి కుక్కలు తరలించి వాటిని కుటుంబ నియంత్రణ చేయలని అధికారులను ప్రజలు కోరుతున్నారు కొన్ని నెలల క్రిందట కుక్కలను టిఆర్ నగర్ సెంటర్ కి తరలించారు కాని ప్రారంభించిన వారం పదిరోజులు మాత్రమే పట్టణంలోని కుక్కలను తరలించి కుటుంబ నియంత్రణ చేశారు.కానీ ఇప్పటి వరకు మళ్లీ కుక్కల తరలించి చికిత్సలు చేయకపోవడంతో మళ్లీ వీధులలో వీధి కుర్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జగిత్యాల జిల్లాతో పాటు జిల్లా కేంద్రంలో పలువీధులలో ఉన్న కుక్కలను తరలించి కుటుంబ నియంత్రణ చికిత్సలు చేయాలని విద్యార్థులు వృద్ధులు మహిళలు వాహనదారులు రాత్రి వేళలో రోడ్డుపై వెళుతున్న పాదాచారుల చిన్నారులను కుక్కల దాడుల నుంచి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## అవస్థలు పడుతున్నాం



**ఆరుముళ్ళ రంజిత్,జగిత్యాల**
జగిత్యాల కుక్కలు చాలా ఇబ్బంది పెడుతున్నాయి..నేను డ్యూటీ ముగించుకొని రాత్రి ఇంటికి వెళ్తుంటే గట్టిగా అరుస్తూ పైపైకి వస్తున్నాయి. ఏ వైపు నుండి కుక్కలు వస్తాయో తెలియదు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇంటికి చేరాల్సి వస్తుంది.

## కుక్కలు చాలా పెరిగాయి



**తోపారపు రమేష్, తులసినగర్, జగిత్యాల**
జగత్యాల పట్టణంలో ప్రతివార్డులో కుక్కలు చాలా పెరిగాయి. రోడ్డు పొడుగున ఇండ్ల వద్ద ఉండడంతో చదవాలి అంటే భయం వేస్తోంది. పగటివూడనే వాటిని చూస్తేనే భయం వేస్తోంది. కుక్కలను అరికట్టే చర్యలు తీసుకోవాలి.

## జగిత్యాల వాణీ నగర్ గీతా విద్యాలయంలో పూర్వ విద్యార్థుల చేయూతతో రూపుదిద్దుకున్న బాల క్రీడా ప్రాంగణం



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి**
వారంతా 20 ఏళ్ల క్రితం పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో విద్య నభ్యసించారు. ప్రస్తుతం దేశ, విదేశాలలో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ జీవితములో స్థిరపడ్డారు. విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో తాము ఉన్నత స్థానంలో నిలవడానికి కారణమైన తల్లి లాంటి పాఠశాలకు తమ వంతుగా ఏదైనా సహాయం చేయాలని సంకల్పించారు. వారి ఆలోచనలకనుగునంగా పాఠశాల ఆవరణలో పూర్వ ప్రాథమిక విద్యార్థుల కోసం క్రీడా ప్రాంగణాన్ని తయారు చేసి చిన్నపిల్లలను పాఠశాలకు ఆకర్షించే విధంగా ఆకర్షణీయమైన ఆట వస్తువులు, క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేశారు. ఆదివారం గీతా విద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 1994-95 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా పూర్వ ప్రధాన ఆచార్య న్యాలమడుగు శంకరయ్య చేతుల మీదుగా క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభింప చేశారు.ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకొని క్రీడా ప్రాంగణంలో చిన్న పిల్లల మాదిరిగా ఆడు కున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గీతా విద్యాలయం పాఠశాలలో తమకు విద్యతో పాటు క్రమశిక్షణ అనుశాసనం దేశభక్తి లాంటి విషయాలను ఆచార్యులు బోధించడం వల్లే తాము జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగామని తెలిపారు. ఇక ముందు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. పాఠశాలకు బాలల క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసిన పూర్వ విద్యార్థులను పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర సంఘచాలక్ జిడిగే పురుషోత్తం,గీతా విద్యాలయం కమిటీ సభ్యులు లక్ష్మణరావు, అశోక్ రావు, మహిపాల్ రెడ్డి,అరుణ్ పాఠశాల ప్రధానాచార్య శివకుమార్, పూర్వ విద్యార్థులు పాక శ్రీనివాస్, వూట్కూరి రామకృష్ణారెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, అనంత్, భాగ్యలక్ష్మి, షర్మిల, శ్రీలత, నక్కల రవీందర్ రెడ్డి, రేగొండ ప్రసాద్, పూర్వ ఆచార్యులు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## షహీద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి




**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28,(ప్రజా జ్యోతి)**
భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమయోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, అత్యంత ప్రభావశీలి అయిన విప్లవకారుడు భగత్ సింగ్ కి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ యువతలో చైతన్యం నింపి జాతీయ ఉద్యమానికి ఉత్తేజితులను చేసిన యోధుడు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిన కుటుంబంలో జన్మించాడు దేశ స్వాతంత్రం కోసం చిన్నతనంలోనే తన ప్రాణాలను త్యాగం చేశాడు. అందరి యువకుల్లా పెళ్లి చూసుకొని జీవితాన్ని గడపాల్సిన వయసులో పరాధీనమైన తన మాతృభూమి విముక్తికై ప్రాణాలొడ్డిన త్యాగశీలి. క్షమాపణ కోరితే ఉరిశిక్ష రద్దయ్యే అవకాశం ఉన్నప్పటికీ నిరాకరించి మరణాన్ని చిరునవ్వుతో ఆహ్వానించిన గొప్ప దేశ భక్తుడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, గాజుల నగేష్, వేముల పొచ్చామల్లు, వేముల దేవారజం, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం, కృష్ణ, బోందుకురి శ్రీనివాస్ , పరంకుషం నరేందర్, చంద్రశేఖర్, కొత్తాకొండ బలన్న, నాయిని సంజీవ్ మరియు భగత్ సింగ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌ను కలిసిన శ్రీ వన దుర్గా సేవా సమితి సభ్యులు

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి**



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను వారి నివాసం లో కలిసిన హస్నాబాద్ శ్రీ వన దుర్గా సేవా సమితి సభ్యులు.హస్నాబాద్ గ్రామం లోని శ్రీ వన దుర్గా సేవా సమితి ఆద్వర్యం లో నిర్వహించే శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో అజిత్ రావు,అజయ్,సాయి చరణ్ తేజ రెడ్డి రాజు రావు సందీప్ విఘ్నేష్ శశి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంతకు శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రిక అందజేత

**జగిత్యాల అర్బన్,సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి**
జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామం లోని వన దుర్గా సేవా సమితి ఆద్వర్యం లో నిర్వహించే శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కి అందజేసిన దుర్గా సేవా సమితి సభ్యులు.



## అమ్మవారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణం తులసి నగర్ లోని శ్రీ దుర్గ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శరన్నవరాత్రుల సందర్భంగా ఆదివారం రోజున ఘనంగా అన్నదానం నిర్వహించగా ఆ కార్యక్రమంలో తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని జగిత్యాల పట్టణ రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో తులసి నగర్ లోని సేవా సమితి శ్రీ దుర్గ సేవా సమితి వారి మండపం వద్ద ఘనంగా అన్నప్రసాద కార్యక్రమాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి,శ్రీ దుర్గా సేవా సమితి వ్యవస్థాపకులు,మాజీ కౌన్సిలర్ తోపారపు రజనీకాంత్ లావణ్య, తోపారపు శ్రీహరి, చింత గిద్ద రాజన్న రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నప్రసాద వితరణ

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్28, ప్రజా జ్యోతి**

జగిత్యాల పట్టణంలోని ధర్మశాల ఆవరణలో దసరా నవరాత్రుల



సందర్భంగా శ్రీ విజయదుర్గ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు కార్యక్ర మంలో అన్న ప్రసాద వితరణ గురించి సేవ సమితి సభ్యు లు వివరిస్తూ ఆకలితో ఉన్నవారికి, ముఖ్యంగా భక్తులకు ఉచితం గా ఆహారం అందించడం అన్నప్రసాద వితరణ ప్రాముఖ్యత ఆహార పంపిణీ ఇది ఆకలితో ఉన్నవారికి, పేదలకు, భక్తులకు భోజనం అందించే ఒక పవిత్రమైన సేవ ఇలా చేస్తున్న అన్నదానం ఒక గొప్ప యజ్ఞంగా భావించబడుతుంది దీనికి ఒక ప్రత్యేకమైన ఆధ్యా త్మిక విలువ అన్నప్రసాద వితరణ అనేది ఒకరి ఆకలిని తీర్చడమే కాకుండా సంతృప్తినిఅందించేఒకసామాజిక,ధార్మిక కార్యక్రమము.

## గొల్లపెల్లి గౌడ సంఘం అధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**గొల్లపెల్లి,సెప్టెంబర్28,ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘంఅధ్యక్షులుగా గుండ గంగాధర్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే గౌరవఅధ్యక్షులుగా గుండ సాయిలు గౌడ్, వైస్ ప్రెసిడెంట్ మునిగాల శేఖర్ గౌడ్,కోశాధికారి గుండ తిరుపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండ రామచంద్రం గౌడ్ కార్యదర్శి గడ్డం గంగాధర్ గౌడ్, పల్లె నారాయణ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు ఈ సందర్బంగా నూతనంగా ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన గుండ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో గత 7సంవత్సరాల నుండి గౌడ సంఘం అధ్యక్షుని పదవి బాధ్యతలు అప్పగిస్తున్న తోటి గౌడ సంఘం పెద్దలకు, సంఘ సభ్యులకు, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గౌడ సంఘం అభివృద్ధి, హక్కులకై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో చండీయాగం

**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య సంఘ భవనంలో దసరా నవరాత్రుల ఉత్సవాల భాగంగా భవనంలో దసరా నవరాత్రుల ఉత్సవాల భాగంగా 2025 సెప్టెంబర్ ఆదివారం రోజున వేద పండితులచే ఘనంగా చండీయాగం నిర్వహించారు. దేశంలోని ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని చండీయాగాన్ని పట్టణ వైశ్య సంఘ సభ్యులు నిర్వహించారు. ఈ చండీయాగం గురించి వేద పండితులు విషు వివరిస్తూ హెూమం అనేది హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన ఆచారము ఇది అగ్నికి ఆహుతులు ఇవ్వడం ద్వారా నిర్వహించబడుతుంది. ఇది సాధారణంగా దేవతలను ప్రసన్న చేసుకోవడానికి ఆశీర్వాదాలు పొందడానికి చేస్తుంటారు. హెూమం యొక్క విశిష్టత హెూమం చేయడంవల్ల అగ్ని ద్వారా మానవుల మాలిన్యాలను పోగొట్టి వారి పవిత్రతను చేస్తుందని ప్రజలు నమ్ముతారు అలాగే హెూమము దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి వారి ఆశీర్వాదాలు పొందడానికి నిర్వహిస్తుంటారు. ఈ హెూమం చేయడం ద్వారా సకల సౌఖ్యాలు ఆరోగ్యం ఐశ్వర్య అభివృద్ధి మానసిక ప్రశాంతతను ఇస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసంగా భావిస్తారు. హెూమాలలో చండీ హెూమము దుర్గాదేవిని ప్రసన్నం చేసుకోవడానికి



నిర్వహించబడుతుంది. ఈ చండీ యాగం వలన ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారి సన్నిధిలలో ప్రతి దసరా నవరాత్రుల్లో చేస్తుంటారు అని అన్నారు.ఈ చండీయాగంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు ఊటూరి నవీన్,వాసవి మాత ఆలయ అధ్యక్షులు అర్వపల్లి రాజేందర్ కార్యదర్శి నాగరాజు మహతి కృష్ణ ,ఎలిమిళ్ళ చంద్రకాంత్, బోనగిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దైవ భక్తి తో పాటు దేశ భక్తి కలిగి ఉండాలి

**మెట్ పల్లి, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి :**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆజాద్ బస్తి యొక్క ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు మరియు దసరా ఉత్సవాన్ని స్వయం సేవకులు ఆదివారం ఎమ్మెస్సార్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్త గంటా తిరుమలజీ మాట్లాడుతూ సమాజంలో దైవభక్తితో పాటు దేశభక్తిని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలన్నారు. ఆర్ఎస్ఎస్ 1925 వ సంవత్సరంలో విజయదశమి నాడు డాక్టర్ హెడ్గేవార్ ప్రారంభించారని ఈ 100 సం.లు గా దేశ భక్తులు గా అనేక మంది యువతను ఆర్ఎస్ఎస్ తయారు చేస్తుంది అని అన్నారు. ఈ 100 స.కాలంలో అయోధ్య లాంటి గొప్ప ఉద్యమాన్ని నిర్వహించి రామ మందిరాన్ని నిర్మించామని తెలిపారు అలాగేఏడు కొండలను రెండు కొండలు గా అప్పటి ప్రభుత్వం చేసినప్పుడు పెద్ద ఎత్తున స్వయం సేవకులు ఉద్యమం చేసి తిరిగి ఏడుకొండలుగా జీవో వచ్చేటట్లు పోరాటం చేశారు. అన్నప్పుడు ప్రజలలోరామ సేతు ఉద్యమంలో కూడా సంఘ్ విశేష కృషి చేసింది. ఈ 100 సం.కాలంలో సందర్భంగా సంఘ్ పంచ పరివర్తన అనే కార్యక్రమాన్ని చేపట్టింది

**నీ కుటుంబాన్ని కాపాడుకోవాలి**

సమాజంలో అందరినీ సమదృష్టి తో చూడాలి. కుల బేధాలు లేకుండా చూడాలి. సమత, మమత, ఏకత మనలో ఉండాలి. నీ చుట్టూ ఉన్న ప్రకృతి నీ, పర్యావరణాన్ని కాపాడుకోవాలి కులాల



వారీగా విడదీయాలని సమాజము లో కొందరు చూస్తున్నారు అలాంటి దుష్ట శక్తుల నుండి మనల్ని మనం కాపాడుకోవాలి అన్నారు స్వదేశీ వస్తువులను సాధ్యమంతా వరకు మన వస్తువులనే మనం వాడాలి. అని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పోచయ్య, తోపారపు నాగయ్య, మానాల రాజారం, సొప్పరి శ్రీనివాస్, రమాకాంత్, భరత్, వంగరి మధుసూదన్ తోపారపు రాజేందర్, పూదరి నరేందర్ గౌడ్, తోకల సత్యనారాయణ, ద్విజేంద్రనాథ్, బత్తుల జగదీశ్వర్ గౌడ్, కోయల్కర్ రాజ్ కుమార్ తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**మెట్ పల్లి, సెప్టెంబర్ 28, ప్రజా జ్యోతి:**

కోరుట్ల నియోజకవర్గం లోని అనుబంధ గ్రామం మండలంలోని ఆరపేటలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాడి కృష్ణారావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బిల్లుల చెల్లింపుల విషయం లో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అధికారులు వ్యవహరిం చాలని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో విశిష్ట అలంకారాలు

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పూజా భజనలు

**గోల్లపల్లి, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** గోల్లపల్లి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక అలంకారాలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు అనంతుల భూమయ్య నాయకత్వంలో ఈ ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఆదివారపు ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారి దర్శనంతో పుణ్యఫలాన్ని పొందారు. ఆలయ పరిసరాలు పూలతో, మామిడాతోరణాలతో, విద్యుత్ దీపాలతో ప్రకాశమానంగా అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. ప్రత్యేకంగా అమ్మవారికి పుష్పాలతో, పసుపుతో, కుంకుమతో, సువాసన గంధాలతో చేసిన అలంకారం అందరినీ ఆకట్టుకుంది. శాస్త్రోక్తంగా అర్చకుల చేతుల మీదుగా మహామంగళహారతి నిర్వహించబడగా, భక్తులు భక్తిశ్రద్ధలతో



పాలుపంచుకున్నారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు సాంప్రదాయబద్ధంగా వేద మంత్రాలు, భజనలతో అమ్మవారిని ఆరాధించారు. సనాతన ధర్మశాస్త్రాల ప్రకారం నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం గోల్లపల్లి పట్టణంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. పట్టణ అధ్యక్షులు అనంతుల భూమయ్య మాట్లాడుతూ, "వాసవీ అమ్మవారి ఆరాధన ఆర్యవైశ్యుల ఏకతా శక్తికి ప్రతీక. ప్రతి కుటుంబం ధర్మం, దానం, దయ అనే వాసవీ మార్గాన్ని అనుసరించడం ద్వారా సమాజం శ్రేయస్సు సాధించవచ్చు" అని పేర్కొన్నారు. భజనలలో మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొనగా, సమాజంలోని పెద్దలు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ ఉత్సవం గోల్లపల్లిలోని ఆర్యవైశ్య సమాజ ఐక్యతకు మరో మైలురాయిగా నిలిచిందని, భక్తులు వాసవీ అమ్మవారి కరుణాకటాక్షాలతో కుటుంబాల్లో శాంతి, సంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా త్రిశక్తి మాత ఆలయంలో లక్ష గాజుల అర్చన

### భారీగా తరలివచ్చిన మహిళలు

**కోరుట్ల సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి**

అంగరంగ వైభవంగా త్రిశక్తి మాత ఆలయంలో నిర్వహించిన లక్ష గాజుల అర్చన కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని ఝాన్సీరోడ్ లో గల గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి మాత ఆలయ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా లక్ష గాజుల అర్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించగా, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని లక్ష గాజులార్చనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి వల్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ దుర్గా దేవి శరన్నవరాత్రులు మహిళలకు పవిత్రమైన రోజు ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం చేసి లక్ష గాజుల అర్చన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. త్రిశక్తి ఆలయంలో సోమవారం సరస్వతి పూజ సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం ఉంటాయని, మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా చండీ హవనం, అన్నదాన%శీ%, రాత్రి లక్ష పుష్పార్చన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు



పాల్గొని విజయవంతం చేయాలని కటుకం గణేష్, వల్లకొండ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వల్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### ఎక్కడ ఉన్న కానీ సంస్కృతి ని మరిచిపోని భారతీయులు



**జగిత్యాల, సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి**

ఆస్ట్రేలియా దేశం లోని సిడ్నీ స్టేట్ లో జగిత్యాల జిల్లాకు చెందిన కుటుంబాలు సిడ్నీ లోని రివర్ స్టోన్ హై స్కూల్ లో జిల్లా ప్రజలు కలిసి తెలంగాణ రాష్ట్రం లో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండగను అక్కడ ఉద్యోగాలు చేస్తూ ఉంటున్న మహిళలు అందరూ ఒక చోట కలిసి బ్రతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. వారు మాట్లాడుతూ బ్రతుకమ్మని మా తెలంగాణ రాష్ట్రం లో వున్నప్పుడు ఎలా వేడుకల్ని జరుపుకున్నామో ఇక్కడ కూడా అలానే జరుపుకున్నాము కానీ మాకు మా రాష్ట్రంలో లేము అనే బాధ మాత్రం ఉంది అని తెలిపారు మేము ఎక్కడ ఉన్నా కాని మన దేశ సంస్కృతిని మరిచిపోము అని అన్నారని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.

# కర్ణ యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కు ఘనంగా నివాళి



**జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 28, ప్రజాజ్యోతి**

జగిత్యాల పట్టణం 25వ వార్డ్ తులసినగర్ లోని కర్ణ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున భగత్ సింగ్ 118 వ జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు డ్రగ్స్ భారిన పడుతూ తమ విలువైన జీవితాన్ని మధ్యలోనే చాలించే ప్రమాదం ఉంది కనుక అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు యువకులు ముందుకు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మల నర్సింగం, ఆర్ముల పవన్, గుమ్ముల లక్ష్మణ్ పల్లికొండ విజయ్,అంకిత్ కళ్యాణ్ విష్ణు రాకేష్ దత్తురామ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో హెూమం, ప్రత్యేక పూజలు

### చిలుక వాహనంపై ఊరేగిన స్వామివారు

**కోరుట్ల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయం లో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం 07,వ రోజు నిర్వహించిన హెూమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి పట్టణ పురవీధుల గుండా చిలుక వాహనంపై ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు, భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడికె రాములు, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, అర్చకులు బిర్నంది నర్సింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, భక్తులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం జరిగిన ఇంటిని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణంలోని బెండపల్లి హిరా మస్జీద్ సమీపంలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి కాలిపోయిన ఇంటిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆదివారం సందర్శించారు బాధితులకు ప్రభుత్వం ద్వారా తగిన సహాయం అందిస్తామని అన్నారు కృష్ణరావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు

# అన్న దాన కార్యక్రమానికి విశేష స్పందన

**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** మాత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో చోప్పదండి బ్రాహ్మణ అర్చక, పురోహిత సంఘం అధ్యక్షుడు తులసి ప్రభాకరచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అమ్మవారి నవరాత్రి పూజలు వైభవంగా జరుగుతున్నాయి. అన్నదాన కార్యక్రమం లో వందలాది మంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఎస్ వి జె సి డైరెక్టర్ సింహాచలం హరికృష్ణ కోబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు. మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య,కౌన్సిలర్ పెరుమాండ్ల మానస గంగయ్య,మంద అంజయ్య, ముద్దం తిరుపతి, మాత యూత్ సభ్యులు బట్టు నవీన్, బోడిగే యుగందర్, బొడిగే రేనా, బరిబద్దల మన్ మేహన్, కడారిసాయి, మంద శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాచండీ దేవి అలంకరణలో దుర్గామాత

**దేవతలకు బోనాలు సమర్పించిన భక్తులు**

**అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే**



**ధర్మారం సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని పత్తిపాక గ్రామంలో శ్రీ విజయ దుర్గా సేవా సమితి శరన్నవరాత్రోత్సవములు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.ప్రతిరోజు శ్రీ లలిత సహస్రనామ స్తోత్ర, పారాయణం నిర్వహిస్తారు. ప్రతి రోజు దుర్గామాతను వివిధ రూపాలలో అలంకరణ చేస్తారు.ఆదివారం రోజున శ్రీ మహాచండీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు.శ్రీ విజయ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గమాత మండపం వద్ద నుండి పెద్ద ఎత్తున మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని బాజా బజంత్రీలు,డప్పు చప్పులతో ఊరేగింపుగా పోచమ్మ గుడి వద్దకు వెళ్లి దేవతకు బోనాలు సమర్పించారు.గ్రామంలో పాడి పంటలు పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు,మాల ధారణ ధరించిన భక్తులు,మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ల మార్పుపై ఆందోళన వద్దు

**హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ కు గడువు లేదు**

**తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు**

**సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** వాహనాల నంబరు ప్లేట్ల మార్పుపై వాహనదారులు ఆందోళన చెందవద్దని సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు.




పాత వాహనాలకు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్(హెచ్ఎస్ఆర్పీ)లు బిగించేందుకు ఎలాంటి గడువు విధించలేదని స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీలోగా హెచ్ఎస్ఆర్ పీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని లేకుంటే రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో జరిమానాలు విధిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని తెలిపారు. వాహనాలకు నంబరు ప్లేట్ల మార్పు అంశం ఇంకా ప్రభుత్వ పరిశీలనలోనే ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని డీటీఓ సూచించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మట నరసయ్య..**



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే వార్డు సభ్యులు ఎంపిటిసి సర్పంచ్ లు ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు మరోవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపుకు దోహదం చేస్తాయని అన్నారు కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తలు నాయకులు తమ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి నాయకులు చెన్ని బాబు పడగల రవీందర్ బండారి బాల్ రెడ్డి గొల్లపల్లి మల్లేశం గుర్రం రాములు పందిర్ల శ్రీనివాస్ గౌడ్ ఎస్కే రఫీ అంతర్పుల గోపాల్ శ్రీ పాల్ రెడ్డి సాయి రెడ్డి రాజ్ కుమార్. చందు ఎలియాస్ పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డికి పలువురి పరామర్శ..

**ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ బండ శ్రీనివాస్ నివాళులు**




**సైదాపూర్ సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ వెనక్కేపల్లి సొసైటీ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి,ఎక్లాస్ పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి మాతృమూర్తి కొత్త సుశీల దేవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ బండ శ్రీనివాస్,జగిత్యాల జిల్లా టౌన్ సహకార సంఘం చైర్మన్ మహిపాల్ రెడ్డి, కల్లెడ సహకార సంఘం చైర్మన్ సందీప్ రావు, ఏసిపి దేవేందర్ రెడ్డి,వరంగల్ ఆర్టీడీ ఏసీబీ జనార్ధన్ లు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా కొత్త సుశీల దేవి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చరు. సుశీల దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ సొల్లేటి కిషన్ రెడ్డి, హుజురాబాద్ మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి,మాజీ పి ఆర్ టి యు అధ్యక్షుడు దొనకొండ సత్యం రెడ్డి, కళాకారుల సంఘాల నాయకులు,వివిధ పత్రికల జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# 'ఆది' తనయుడు 'కార్తీక్' వినూత్న సేవకు ప్రశంస

**-శాలువాలతో చిన్నపిల్లలకు గౌన్ల తయారీ-హనర్ టూ హ్యూమనిటీ పేరిట సామాజిక సేవ**

**- ప్రభుత్వ విప్ చేతులమీదుగా పంపిణీ**



**వేములవాడ, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వినూత్న కార్యక్రమానికి శ్రీకారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనయడు ఆది కార్తీక్ వినూత్న కార్యక్రమం చుట్టాడు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వివిధ సందర్భంల్లో వచ్చిన శాలువాలను హనర్ టూ హ్యూమనిట్ పేరుతో చిన్నపిల్లకు గౌన్లు కుట్టించాడు. కాగా, అట్టి గౌన్లను వేములవాడ పట్టణంలో పలు కాలనిలల్లోని చిన్న పిల్లలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూనేను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి వచ్చిన ఎన్నో శాలువాలను ఆది కార్తీక్ గౌన్లుగా రూపొందించడం జరిగిందని తెలిపారు. నా కుమారుడు ఆది కార్తీక్ వచ్చిన ఆలోచనను అభినందిస్తూ, హనర్ టూ హ్యూమనిట్ పేరుతో గౌన్లు కుట్టించి పంపిణీ చేస్తున్నామని కొనియాడారు. వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆది కార్తీక్ ను అభినందిస్తున్నానని అన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవ కార్యక్రమంలో ముందుకు పోవాలని ఆది కార్తీక్ కు సూచించారు. ఇలాంటి వినూత్న ఆలోచన మరికొందరికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. గౌరవార్థం వచ్చినశాలువాలు ఉపయోగంలోకి రావడం పట్ల తృప్తి కలుగుతుందన్నారు. శాలువాలను పంపిణీ చేస్తున్న సందర్భంగా పలువురి ఉపాధి లభిస్తుందన్నారు.

# శాంతియుత వాతావరణంలో దసరా పండుగను జరుపుకోవాలి

## దుర్గ మాత నిమజ్జనోత్సవంలో డీజెలకు అనుమతి లేదు

### చిగురుమామిడి ఎస్సై రేణికుంట సాయికృష్ణ...



**చిగురుమామిడి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** బతుకమ్మ,దసరా పండుగను మండల ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎస్ఐ రేణికుంట సాయికృష్ణ విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఎస్సై సాయి కృష్ణ విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 17గ్రామాల ప్రజలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలిపారు.బతుకమ్మను చెరువుల్లో నిమజ్జనం చేసేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.దసరా పండుగను అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఐక్యమత్యంతో జరుపుకోవాలని,మద్యం సేవించి గొడవలకు కారణమైతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తారని,మద్యం సేవించి వేడుకల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుర్గామాత నిమజ్జోత్సవ కార్యక్రమంలో డీజెలకు ఎలాంటి అనుమతి లేదని,యువత దుర్గ మాతను నిమజ్జనం చేసే సమయంలో తగు జాగ్రత్త తీసుకోవాలని కోరారు.పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారు మండల ప్రజలను కోరారు.నిబంధనలను ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కేసులు తప్పవని చెప్పారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన భక్తులు



**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని అమ్మవారికి పట్టు వస్త్రాలను భక్తులు సమర్పించి భక్తిని చాటుకున్నారు. దేవి ,శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతి రూపం లో దర్శనం ఇచ్చారు.చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం స్వరూప మల్లారెడ్డి , గుర్రం జయప్రద మల్లారెడ్డి, గుర్రం కవిత జగన్నాథరెడ్డి, గుర్రం విజయ చంద్రారెడ్డి, గుర్రం పద్మ శ్రీనివాసరెడ్డి దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలను, ఒడిబియాన్ని, అలంకరణ వస్తువులను అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, భాష్యం నవ్య కుమార్ దంపతులకు ఆశీర్వచనాలను అందజేశారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న భాజపా జిల్లా అధ్యక్షుడు



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుర్గ భవాని సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి పూజా కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ., ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మండల అధ్యక్షులు రేపాక రామచంద్రం మండల ప్రధాన కార్యదర్శి నంది నరేష్ బిజెపి యువ నాయకులు అక్కపల్లి నవీన్ రెడ్డి మరియు వంగ అనిల్ రెడ్డి మరియు వంతడుపుల సుధాకర్ పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణ మరియు బోనాల సాయికుమార్ బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓగులాపూర్ లో మొక్కజొన్న క్షేత్ర ప్రదర్శన..

## ఆదర్శరైతు గడ్డం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సత్కరించిన రైతులు




**చిగురుమామిడి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** అధిక దిగుబడినిచ్చే సి.పి 509 మొక్కజొన్న పంట క్షేత్ర ప్రదర్శనను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామంలోని గడ్డం శ్రీనివాస్ రెడ్డి అనే రైతు వ్యవసాయ క్షేత్రం వద్ద ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ రెడ్డి వేసిన నాలుగు ఎకరాల మొక్కజొన్న పంటలో పంట దిగుబడిపై ఓగులాపూర్ రైతులతో పాటు,కోహెడ మండలం ఎర్రగుంటపల్లె,గొట్లమెట్ల, తీగలకుంటపల్లె,వింజంపల్లె గ్రామాల రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మొక్కజొన్న కంపెనీ నిర్వాహకులు మాట్లాడుతూ సి.ఆర్ 509మొక్కజొన్న సీడ్ లావు,పొడవైన కండెలతోపాటు అధిక వరుసలతో అధికదిగుబడి నిస్తుందని చెప్పారు.అన్ని రకాల వాటిని తట్టుకొని అధిక దిగుబడినిచ్చే ఈ సీడ్ ను రైతులు వేసి పంట దిగుబడిని గుర్తించాలని చెప్పారు.మొక్కజొన్న పంటను వేసి అధిక దిగుబడిలో ఆశిస్తున్న ఆదర్శ రైతు గడ్డం శ్రీనివాస్ రెడ్డిని మొక్కజొన్న సీడ్ కంపెనీ నిర్వాకులు,తోటిరైతులుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 100మంది రైతులు పాల్గొన్నట్లు చెప్పారు.

# రేవెల్లి లో మహిళలకు బతుకమ్మ కోలల పంపిణీ



**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల పరిధిలోని రెవెల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లాల అఖిల్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో గ్రామ మహిళలకు కోలలను పంపిణీ చేశారు. కోలలను పంపిణీ చేసిన నల్లాల అఖిల్ ను మహిళలు, నాయకులు అభినందించారు.కార్యక్రమంలో మహిళా సంఘం సిఏ గుగ్గిల భాగ్య, మునీగాల ఉమా, గ్యాజంగి రమ, మహిళా సంఘం గ్రూప్ లీడర్లు, సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శత వసంతాల శతాబ్ద ఉత్సవంలో ఆర్ఎస్ఎస్



**ముస్తాబాద్ సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి):** రాష్టియ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలలో ముస్తాబాద్ ఉప మండలంలో శతవసంతాల ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అనేక మంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ప్రజలు మేధావులు పాల్గొన్నారు.

# దుర్గామాతను దర్శించుకున్న మంత్రి తనయ



**ధర్మారం సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని కటికెనపల్లి గ్రామంలో దుర్గామాత ఆలయంలో అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి లక్ష్మణ్ కుమార్ తనయ హరీశ్వర్ మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, పార్టీ నాయకులు కొత్త నరసింహులు,ఒరెం చిరంజీవి,సాగర్ ఉన్నారు.

# ఎలాంటి అనుమతి లేని ఇసుక టిప్పర్ సీజ్

**ముస్తాబాద్ సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి ):** ఆదివారం సెప్టెంబర్ 28 రోజున మధ్యాహ్నం సమయంలో వల్లపు శ్రీకాంత్ 22 స తండ్రి కోటయ్య గ్రామం లింగారెడ్డిపల్లి అతడు సిద్దిపేట నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తన టిప్పర్ లో ఇసుక నింపుకొని పోతుగల్ గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా టిప్పర్ను పట్టుకొని ఇసుక టిప్పర్ను సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తుని రిమాండ్ కు తరలించామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.



## తెలంగాణ ప్రజల సాంప్రదాయ సంస్కృతి బతుకమ్మ పండుగ

**కొనరావుపేట: సెప్టెంబర్.28(ప్రజా జ్యోతి):** ధనిక పేద బీద హెూదా అనే తారతమ్యం లేకుండా పూలు కలబోసి కలిసిమెలిసి ఆడే ఆట బతుకమ్మరవి గాంచని చోటు కవి గాంచినట్లు అదే కవి చే రచించబడి పాడించబడే ఆడించబడే ఆట బతుకమ్మపకృతి దేవుళ్లను పుష్పాలతో పూజించే సాంప్రదాయమైన అదే పుష్పాలను బతుకమ్మ గా బొడ్డెమ్మ గా గౌరమ్మ గా పూజించబడేది బతుకమ్మ(సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా అగ్రహారం దేవస్థానం మాజీ ధర్మకర్త ధర్మారం)

## బిఆర్ఎస్ అనుబంధ కమిటీల ఏర్పాటు

**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**
బిఆర్ఎస్ అనుబంధం కమిటీ లను మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అదేశానుసరం ఏర్పాటు చేశారు. మాజీ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్, మాజీ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, చొప్పదండి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, బందరపు అజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యవర్గాలను ప్రకటించారు. కాట్నపల్లి అనుబంధ గ్రామం మల్లన్నపల్లి 9వ వార్డు అధ్యక్షుడిగా బండారి తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా బండారి ఆంజనేయులు, 10వ వార్డ్ కమిటీ అధ్యక్షులు గోళ్ళే నారాయణ, ప్రధాన కార్యదర్శి బండారి శివశంకర్, బి ఆర్ ఎస్ యువజన విభాగం మల్లన్నపల్లి గ్రామ అధ్యక్షులుగా దుర్గం ఈశ్వర్,ప్రధాన కార్యదర్శిగా బండారి నరేందర్ ను ఎన్నుకున్నారు.

## కోతులను కొట్టే ప్రయత్నం లో కింద పడి వ్యక్తి మృతి



**కోనరావుపేటబీ సెప్టెంబర్.28(ప్రజా జ్యోతి):** కోతులను వెల్లకోట్టే ప్రయత్నంలో కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుద్దాల గ్రామానికి చెందిన బొడ్డు రాజయ్య(60) కొంతకాలం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఆరోగ్యం సహకరించక తిరిగి వచ్చాడు. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రోజులాగే ఇంటి దగ్గర ఉండగా కోతల గుంపు ఇంటి పైకి రావడంతో వాటిని వెళ్ళగొట్టే ప్రయత్నంలో ఒక్కసారిగా మీదికి రావడంతో గట్టిగా అరిసి కుప్పకూలి పడిపోయాడు. కుటుంబ సభ్యులు చూసి వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లగా పల్స్ రేటు పడి పోవడం వలన మృతి చెందాడని తెలిపారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాదం నెలకొంది. కోతులతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కోతుల బారి నుండి తప్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

## గోపి జ్ఞాపకార్ధం క్రికెట్ టోర్నమెంట్

### గెలిచిన టీం సభ్యులకు బహుమతులు అందజేత.

**ధర్మారం సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని దొంగతుర్తి గ్రామంలో కీ.శే. ముక్కెర గోపి జ్ఞాపకార్థం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో ఏ టీం,పోచమ్మ వాడ టీం రెండు టీములు పోటీ పడగా ఏ టీం విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా గెలిపించిన విన్నర్స్,రన్నర్ ల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గోపి కుటుంబ సభ్యులు,మాజీ ఎంపీటీసీ చొప్పరి చంద్రయ్య,జ్యోతిరావు పూలే పిన్సిపాల్ జక్కని రాజేశం,దొంగతుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్మ పరమేష్,తమ్మడవేణి రవీందర్,వేల్పుల శంకర్, అలువాల రాజేశం,వేల్పుల చంద్ర శేఖర్,వేల్పుల శ్రీను, యాకుబ్,కుంభం లక్ష్మణ్, కాల్వ బాపన్న,జుంజిపల్లి దిలీప్,ముదం శ్రవణ్,పల్లపు ప్రసాద్,స్నేహితులు,జితేందర్, రాజు,బాలరాజు,బండి శ్రీకాంత్,కాల్వ రాజు,రాకేష్ పాల్గొన్నారు.



# ఆస్ట్రేలియాలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

### తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):**
తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా ఆస్ట్రేలియా దేశంలో బతుకమ్మ సంబరాలు వైభవోపేతంగా జరిగాయి. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ క్వీన్స్ ల్యాండ్ ఆధ్వర్యంలో బ్రిస్ బేన్ నగరంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అక్కడ నివసిస్తున్న తెలంగాణ వాసులే కాకుండా ఇతర ప్రవాసభారతీయులు వేడుకలకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ సప్తసముద్రాలు దాటి ఇతర దేశానికి వచ్చి నివసిస్తున్నా కూడా తెలంగాణ సంప్రదాయాలనుపాటిస్తుండడం సంతోషంగా ఉందని తెలిపారు. బతుకమ్మ ఖ్యాతి ఖండాంతరాలు దాటడంతెలంగాణసంస్కృతికిఎంతో గర్వకారణమన్నారు. బతుకమ్మ, బోనాలతో పాటు ఇతర తెలంగాణ పండగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని వివరించారు. తెలంగాణ సంస్కృతిని పరిరక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని, బతుకమ్మ వంటి పండగల కోసం ప్రత్యేకంగా నిధులు విడుదల చేశారని పేర్కొన్నారు. చైర్మన్ ఐరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతికి తెలంగాణ నిలయమని, అందులో నుంచి పుట్టుకొచ్చిన బతుకమ్మ వంటి



వేడుకలకు ప్రపంచంలోనే తెలంగాణకు ప్రత్యేకమని తెలిపారు. అలాంటి ప్రత్యేక గుర్తుపు కలిగిన బతుకమ్మ వేడుకలను ఆస్ట్రేలియా వంటి దేశంలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. పంచంలోని ప్రతీ ప్రాంతానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు పరిచయం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.ఈ సంబరాల్లో తెలంగాణ అసోసియేషన్ ఆప్ క్వీన్స్ ల్యాండ్ అధ్యక్షుడు నరేందర్ కుమార్ చొల్లూరి, ఉపధ్యక్షుడు మాధవ రెడ్డి గుర్రం, కార్యదర్శి దయాకర్ బచ్చు, అసోసియేషన్ ప్రతినిధులు ఉమేశ్ వంగపల్లి, సంతోష్ రావు ఏకే, విజయ నల్ల, శ్రీకళా రూపిరెడ్డి, ప్రియాంక కర్క, విజయ్ కోరబోయిన, ప్రేమలత వాసాల, విరించి రెడ్డి ఎక్కంటి, హరిత తన్నీరు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సి ఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### బి ఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్.

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర మహిళలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా యావత్తు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బి ఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్లో బిఆర్ఎస్ పార్టీ నగరశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా శ్రేణులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయకపోవడానికి నిరసిస్తూధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలియజేస్తూబతుకమ్మ పాటలను ఆడి పాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ పండుగకు పంపిణీ చేసిన చీరలను బిఆర్ఎస్ పార్టీ మహిళలు ధరించి వచ్చి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్నీ అదేవిధంగా మహిళలను , రైతులను ప్రతి ఒక్కరిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని.. తెలంగాణ ప్రజలకు అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కి తెలంగాణ ప్రజలను నైవంచనకు గురిచేసిందని.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా.. కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. కెసిఆర్



హయాంలోతెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతోఉన్నారని. ప్రతి బతుకమ్మ పండుగకు మహిళలందరికీ చీరలు పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న రోజుల్లోకాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గంది మహేష్ - మాధవి, ఎడ్ల సరిత-అశోక్, గుగ్గిల్ల జయశ్రీ- శ్రీనివాస్, నక్క పద్మ - కృష్ణ, నందెల్లి రమాదేవి, మర్రి భావన- సతీష్, తాటి ప్రభావతి, వాల రమణారావు, కంసాల శ్రీనివాస్, కుర్ర తిరుపతి, దిండిగాల మహేష్, బోనాల శ్రీకాంత్, తోటరాముడు ,ఏవి రమణ, ఐలేందర్ యాదవ్, దుర్షేడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మైనార్టీ నగర అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, నాయకులు నవాజ్ హుస్సేన్, మరియు ఆయా డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మాత దుర్గా భవాని నవరాత్రుల సందర్భంగా పల్లకి సేవ

**రామగుండం( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28.** అయోధ్య నగర్ శ్రీ మాత దుర్గ భవాని ఆలయంలో నవరాత్రుల సందర్భంగా అమ్మవారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించిన సిద్ధి ధాత్రి కమిటీ అమ్మవారి పల్లకి సేవలో



పాల్గొన్న మాజీ జెడ్పిటిసి అయోధ్య సింగ్ మాజీ కార్పొరేటర్ ఇసంపల్లి అంజూర్. కోఆర్డినేటర్ కిరణ్. బల్వాన్ సింగ్.పందుల కృష్ణ. విజయ్ .శ్రీను .వినోద్. రవి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి ఏనుగు మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు



**వేములవాడ, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):** వేములవాడ కోర్టు అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిసె సదానందంని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్, గుడిసె అనిల్, అయిత వెంకన్న, సంతోష్ రెడ్డి, వనపర్తి పర్శరాములు, జనార్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజి రెడ్డి, విక్కుర్తి సాయి, కొమురయ్య, రామచంద్రం, మహేందర్, మనోజ్, జగదీష్, వెంకటేష్, స్వామిరెడ్డి,బండి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు

# శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు

**రూ. 12 కోట్లతో దూళికట్ట నుండి ర్యాకల్ దేవుపల్లి వరకు నూతన డబల్ రోడ్డు శంకుస్థాపన..**

**గ్రామాల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తుంది..- గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతన బి.టి రోడ్ల సదుపాయం..**

**అభివృద్ధి, సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధి.. - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 28:** ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో రూ. 29 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసి అనంతరం రూ. 12 కోట్ల నిధులతో దూళికట్ట నుండి ముప్పిటితోట మీదుగా ర్యాకల్ దేవుపల్లి గ్రామం వరకు నూతన బి.టి డబల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన తదుపరి నూతన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణ పనులు ప్రారంభించి వారందరికీ ప్రొసైడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి మరియు సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ చిత్తశుద్ధితో ఉంటుందని అన్నారు. ముఖ్యంగా గౌరవ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల అభివృద్ధిపై దృషి సారించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెద్దపల్లి నియోజకవర్గంలో గొప్ప స్థాయిలో నిధులు మంజూరు చేపించి గ్రామాలను అనుసంధానం చేస్తూ మండల కేంద్రాలకు అలాగే మండల కేంద్రాలను అనుసంధానం చేస్తూ జిల్లా కేంద్రానికి నూతన రోడ్లను నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కటిగా నెరవేరుస్తుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి పథంలో ప్రజలందరూ నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 28( ప్రజాజ్యోతి):** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మంకమ్మతోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి మానేర్ స్కూల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాననీయ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. ఎన్నో విదేశీ శక్తులు మన దేశ ఐక్యతను దెబ్బ తీయాలని అలాగే మన అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. సామాజిక పరివర్తన మరియు దేశ అభివృద్ధి కొరకు భారతీయులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం , పర్యావరణ పరిరక్షణ, మరియు పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోడ్డు స్వప్నాలు శాఖలో పని చేసి రిటైర్ అయిన శ్రీ ఎరుకల రమేష్, పురప్రముఖులు, మరియు స్వయంసేవకులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ గుడిలో భజన సంకీర్తనలు



**చొప్పదండి, సెప్టెంబర్ 28(ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని దుర్గమ్మ ఆలయంలో ఆదివారం భజన,స్వాములకు భిక్ష కార్యక్రమాలు నిర్వహించారు.హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ఆలపించిన భజన సంకీర్తనలు పలువురిని ఆకట్టుకున్నాయి.అనంతరం భవాని దీక్ష స్వాములకు కూసుకుంట్ల అరుణ శంభు లింగారెడ్డి ఆధ్వర్యంలో భిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకుడు చీకట్ల లచ్చ య్య మాట్లాడుతూ స్వాములకు భిక్ష ఏర్పాటుచేసిన అరుణ శంబులింగారెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా దుర్గమ్మ తల్లి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు.

# పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), సెప్టెంబర్ 28 :** పెద్దపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, కార్యవర్గ సభ్యులు తిర్రి సుధాకర్ లను కొలిపాక శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల ఐక్యత, సేవా భావం సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించి పాత్రికేయ వర్గానికి తన మద్దతు కొనసాగుతుందని తెలిపారు. జర్నలిస్టులు మరింత సౌకర్యాలతో తమ వృత్తిని సాగించేందుకు అవసరమైన సహాయం ఎల్లప్పుడూ అందిస్తానని శ్రీనివాస్ గారు భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రముఖులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమం

**కొనరావుపేట: సెప్టెంబర్.28(ప్రజా జ్యోతి)ః** కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో బీజేపీ నాయకులు మాన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ బాగా సింగ్ అలాగే కమాండర్ రూప గురించి వివరించారు భారతీయ నౌకాదళం 45 వేల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేశారని బోటు ఎలా ముందుకు వెళ్లాలో తెలియజేశారు ప్రపంచంలోనే మొట్టమొదటి సారిగా వెళ్ళిన వారు వీరేనని కాబట్టి వారితో మన కి బాత్ కార్యక్రమంలో ప్రసంగించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ప్రధాన కార్యదర్శి భైరగొని సురేష్ గౌడ్ నాయకులు జవ్వాజి తిరుపతి గౌడ్ కుష సురేష్ నాగరాజు తదితరులు ఉన్నారు.



# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్ 28: కలెక్టరేట్లో సోమవారం నాడు (29.09.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు. సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్ల నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు**

**ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్**



**జమ్మికుంట,సెప్టెంబర్28( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపేల్లి రోహిత్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి పోరాడి దేశానికి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడడాని పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. హుజురాబాద్ మండల కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నేటి విద్యార్థి లోకం భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గణేష్, రాధాకృష్ణ, సాయికిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు..

# దుర్గా మాత అమ్మవారి వద్ద చండీ హెూమం

**ముస్తాబాద్ సెప్టెంబర్ 28( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్న నవరాత్రోత్సవంలో భాగంగా ఆదివారం రోజున అమ్మ భవాని స్వాములు ఉదయం అమ్మవారికి పురోహితులతో ప్రత్యేక పూజలు చెండి హెూమం యాగం నిర్వహించారు అనంతరం భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి విగ్రహదాత తలారి లక్ష్మీరాజు,అన్నదాత అన్నమనేని సుధాకర్ రావు అందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తన్నీరు గౌతంరావు బిజెపి సీనియర్ నాయకులు తన్నీరు ప్రభాకర్ రావు,కోల కృష్ణ ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు, అమ్మవారిని ప్రార్థిస్తూ పల్లె పట్టణ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో అమ్మవారి భవాని స్వాములు మహిళలు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజవర్గ ప్రజలందరికీ సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు

**పూలను,ప్రకృతిని దైవంగా భావించే గొప్ప పండుగ బతుకమ్మ**

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, సెప్టెంబర్28 (ప్రజాజ్యోతి ):** పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని,ఎంగిలిపూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులను పూజిస్తూ జరుపుకుంటారని నియోజవర్గ ప్రజలందరికీహుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇంచార్జివొడితలప్రణవ్సద్దులబతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని ఇక్కడ జరుపుకునే బతుకమ్మ పండుగ చిన్న,పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట్లో ఆనందంగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని,ప్రతి ఒక్కరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.



# సద్దుల బతుకమ్మ పండుగకు పూర్తయిన ఏర్పాట్లు

**మున్సిపాలిటీ పరిధిలో 14 చోట్ల బతుకమ్మ కి ఏర్పాట్లు**

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**జమ్మికుంట,సెప్టెంబర్28( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో బతుకమ్మ ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సోమవారం బతుకమ్మ ఆటలు ఆడేందుకు ఘాట్ల వద్ద మహిళలకు లైటింగ్, బతుకమ్మ ఘాట్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ మహిళల సాంప్రదాయ పండుగైన బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ శాఖ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 14 చోట్ల బతుకమ్మ ఆటలు మహిళలు ఆనందోత్సాహాలతో నిర్వహించుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.



# ఐక్యమత్యంతో బతుకమ్మ, దసరా పండుగ జరుపుకోవాలి

**ధర్మారం ఎస్సై ప్రవీణ్ కుమార్**



**ధర్మారం సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** ధర్మారం మండలం ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ ప్రజలకు బతుకమ్మ,దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగాఎస్సై మాట్లాడుతూ... మండలంలోనిప్రజలందరూ సద్దులబతుకమ్మ, దసరాపండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వివిధ గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాల నిమజ్జనంలో భక్తులు జాగ్రత్త వహించాలని కోరారు. దసరా పండుగను అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఐక్యమత్యంతో పండుగ జరుపుకోవాలని కోరారు. మద్యంసేవించి వాహనాలునడపరాదని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాలలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా మద్యం సేవించి నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# భీమేశ్వరాలయంలో పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**వేములవాడ, సెప్టెంబర్ 28,(ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన విస్తరణ పనుల్లో భాగంగా భక్తులకు భీమేశ్వరాలయంలోస్వామి వారి దర్శన భాగ్యం అందించాలనే ఉద్దేశంతో జరుగుచున్న అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ భీమేశ్వర ఆలయం, వీఐపీ రోడ్, పార్కింగ్ స్థలాలు, ఇతర ప్రాంతాలను సమీక్షించి, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. భీమేశ్వర ఆలయంలోస్వామివారికిజి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న వసతి సౌకర్యాలు, షెడ్లు, శంకరమఠంలో నిర్మిస్తున్న అభిషేకం, కళ్యాణ మండపాలు, క్యూలైన్లు, కౌంటర్లు, ఇతర సౌకర్యాల గురించి అధికారులతో కూలంకషంగా చర్చించారు. అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అలాగే, వేద పాఠశాల ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ ఏర్పాటు చేస్తున్న వసతులపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి, కార్యనిర్వాహక ఇంజనీర్ రాజేష్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు రఘునందన్, మహిపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్ మరియు తదితర ఉద్యోగ సిబ్బంది పాల్గొన్నారు. ఆలయంలో చేపట్టిన పనులు మరింత వేగవంతం కానున్నాయని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అతి త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు తెలిపారు.

# దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 28 ( ప్రజాజ్యోతి):**
బతుకమ్మ వేడుకలను పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి డాక్టర్ మేకల శిల్పా రెడ్డి, బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి హాజరయ్యారు ఈ కార్యక్రమం తదనంతరం చిరు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీమతి అరకుల సుధ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుగుణ రెడ్డి రాష్ట్ర మహిళా మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోదాసు మాధవి కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడేపు రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా సెక్రెటరీ కర్నె హరీష జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి పల్లం అన్నపూర్ణ జిల్లా మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పండుగ మాధవి సిరిసిల్ల పట్టణం మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి వైశాలి మరియు ఎల్లారెడ్డిపేట మహిళా



మోర్చా మండల అధ్యక్షురాలు శ్రీమతి దాసరి పూర్ణిమ బిజెపి సీనియర్ నాయకురాలు శ్రీమతి పోకల భవాని జయ శ్రీ మరియు కౌసల్య పూజిత మరియు మహిళలు మరియు చిన్నపిల్లలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు జరుపుకోవాలి

**ముస్తాబాద్ సెప్టెంబర్ 28 ( ప్రజా జ్యోతి ):**
సద్దుల బతుకమ్మ పండగ సందర్భంగా ముస్తాబాద్ మండల ప్రజలు ఆనందంగా భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు ఏర్పాటు చేసింది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోబడినవి మహిళలు బాలికలపై వేధింపులు జరగకుండా ముష్టి పోలీసులు నియమించబడ్డారు మహిళలను తాగడం



ఫోటోలు లేదా వీడియోలు తీయడం ప్రయత్నించడం వంటి చర్యలను అత్యంత తీవ్రంగా పరిగణించి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోబడతాయి పండగ సందర్భంగా డీజే లు అనుమతించబడవు కేవలం మైక్ స్పీకర్లు మాత్రమే వినియోగించవచ్చు ప్రజలందరూ పోలీసు విభాగానికి సహకరించి భద్రత సూచనలను పాటించి సద్దుల బతుకమ్మ పండగను విజయవంతంగా చేయాలనీ కోరారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షణీయం

### బీసీ అజాద్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు చందు యాదవ్

**జమ్మికుంట, సెప్టెంబర్28 ( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల బీసీ అజాద్ ఫెడరేషన్ జమ్మికుంట మండల అధ్యక్షుడు వేల్పుల చందు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42



శాతం రిజర్వేషన్ కల్పించి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీలకు న్యాయం చేసిందంటూ కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన 42 శాతం రిజర్వేషన్ ప్రకారం విద్యావంతులు యువకులు ఎన్నికల్లో పోటీ చేసి తమ గ్రామాలను అభివృద్ధి పథంలో నిలవాలని పిలుపునిచ్చారు..

# నగరంలో డ్రోన్ కెమెరాలతో ట్రాఫిక్ పరిశీలన

### -కరీంనగర్ ట్రాఫిక్ సీఐ కరీముల్లా ఖాన్

**కరీంనగర్ క్రైం,సెప్టెంబర్ 28,ప్రజాజ్యోతి:**
దసరా,బతుకమ్మ పండుగ సందర్భంగా కరీంనగర్ లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నట్లు కరీంనగర్ ట్రాఫిక్ సీఐ కరీముల్లా ఖాన్ ఆదివారం తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీని వాడుకోవడంలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు మరో ముందడుగు వేసినట్లు తెలిపారు.ప్రస్తుతం దసరా,బతుకమ్మ పండుగ దృశ్య కమిషనరేట్ పరిధిలో సవాలుగా మారిన ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు వినూత్న రీతిలో డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు,ఈ డ్రోన్ల



సహకారంతో ఎక్కడైనాట్రాఫిక్ స్తంభిస్తే ఆ ప్రదేశానికి వెంటనే డ్రోన్ కెమెరాలను పంపించి అక్కడి పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలిస్తారు.అదే సమయంలో సంబంధిత ట్రాఫిక్ సిబ్బందిని సమస్య ఉన్న ప్రదేశానికి పంపించి.. పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు,ఈ విధానంతో రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని ఆయన పేర్కొన్నారు

# టీ కొట్టు నిర్వాహకుడితో 'ఆది శ్రీనివాస్' ఆత్మీయత

**వేములవాడ, సెప్టెంబర్ 28, (ప్రజాజ్యోతి):**
వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా భీమేశ్వర ఆలయంలో జరుగుతున్న పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది



శ్రీనివాస్ పరిశీలించారు.
ఈ క్రమంలో పక్కనే ఉన్నా టీకొట్టు నిర్వాహకుడి వద్ద ఆది శ్రీనివాస్కాసేపు ఆగి, చాయ్ దందా ఎలా నడుస్తుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో నాయకులతో కలసి చాయ్ సేవించారు.

# ఇల్లందకుంటలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం

### 30కోట్ల లోన్ బడ్జెట్ పై సంబరాలు



**ఇల్లందకుంట,సెప్టెంబర్28 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట మండల కేంద్రంలో నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు ఎండి రఫీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించారు. నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు రఫీ మాట్లాడుతూ... 75 ఏళ్ళలో నూర్ భాషా దూదేకుల కులస్తుల అభివృద్ధి కోసం ఎన్ని ప్రభుత్వాలు ముఖ్యమంత్రులు మారిన ఎవరు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని మొదటిసారి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 30కోట్ల లోన్ బడ్జెట్ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మంత్రులకు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు.. మైనార్టీ ముస్లింలలో నూర్ భాషా దూదేకుల కులంలో అభివృద్ధికి నోచుకోక బేకరీలలో, సైకిల్ షాపులలో, పరుపులు కుట్టు కుంటూ, బ్యాండ్ మేళం వాయించు కుంటు తమ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి తమ కుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు కృషిచేసిన ముఖ్యమంత్రి కి ఇతర మంత్రులకు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా నూర్ భాషా దూదేకుల కులస్తులకు ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించి ఆర్థిక ఎదుగుదలకు సహకరించాలని కోరారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ పెద్ది కుమార్ హాజరై మాట్లాడుతూ ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ని ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాలు ఎలక్ట్రికల్ స్కూటీలు వితంతువులకు ఒంటరి మహిళలకు లోన్ సౌకర్యాన్ని కల్పిస్తూ బాసటగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కభారస్థాన్ అధ్యక్షుడు హుస్సేన్, నూర్ బాషా దూదేకుల కుల సంఘ రాష్ట్ర నాయకులు అన్వర్ బాబు, లాల్ మమ్మద్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అ్గర్ పాషా, సిరిసేడు మైనార్టీ సెల్ అధ్యక్షుడు గపూర్, అక్బర్, అబ్బాస్,అలి, అబ్దుల్ గని, సర్దర్,కలిల్, హకీమ్ పాషా,మాంసబ్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్య కోర్స్ లతో ఉపాధి అవకాశాలు

### దసరా సెలవులలో విద్యార్థులకు ఇంటర్నషిప్ ప్రోగ్రాం

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. విఠల్

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):**తంగళ్లపల్లి మండలం మండేపల్లి ఆదర్శ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సర 32 మంది విద్యార్థులు వృత్తి విద్యకు సంబంధించి ఇంటర్నషిప్ శిక్షణ తీసుకుంటున్నారని



ప్రిన్సిపల్ ఎం. విఠల్ తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. తెలంగాణ సమగ్ర శిక్ష ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ లెవెల్ 4, విద్యార్థులు ఈ నెల 21 నుండి 30 వరకు పది రోజుల ఇంటర్నెట్ షిప్ శిక్షణ కొనసాగుతుందని ఫీజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ట్రేడ్ నుండి 20 మంది విద్యార్థులకు పవర్ జిమ్, ఆశిష్ జిమ్ సెంటర్ లో మరియు బ్యూటీ అండ్ వెల్నెస్ 12 మంది విద్యార్థులకు అక్షిత పార్లర్ లో శిక్షణ తీసుకుంటారని అలాగే మన నిత్యజీవితం లో రోజు జిమ్ మరియు బ్యూటీ టిప్స్ ప్రాక్టీస్ చేయడం వల్ల ప్రయోజనలు తెలుసుకుంటారని భవిషత్తు లో ఈ వృత్తి విద్య ద్వారా ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఎం. డి. హనీఫ్ మరియు వి సాయినవ్య మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా విజయదశమి ఉత్సవాలు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేటలోని జనతా పరపతి సంఘంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విజయదశమి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ శెంకేశి శంకర్ రావు, ముఖ్యవక్తగా హిందూ వాహిని అఖిల భారతీయ సహ సంఘటన్ మంత్రి దేవేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలోని ప్రతి బస్తీ, గ్రామంలో విజయదశమి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత వంద సంవత్సరాలుగా ఆర్ఎస్ఎస్ దేశం కోసం చేసిన సేవా కార్యక్రమాలు, ఉద్యమాలను కొనియాడారు. ముఖ్యంగా ఈ శతాబ్ది ఉత్సవాలలో ప్రతి గ్రామంలో పంచపరివర్తన అనగా కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, సామాజిక, సమరసిత, స్వదేశీ పౌరనియమాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని, అదే భారత దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో పద సంచలన్ (రూట్ మార్చ్) చేయడం జరిగింది. ఇందులో సుమారు వందమంది గణావేశ స్వయంసేవకులు దేశభక్తి గేయాలు, నినాదాలతో గ్రామం మొత్తం తిరిగి హిందూ సంఘటన్ శక్తిని ప్రదర్శించడం జరిగింది.

# బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**-పాల్గొన్న గంట కళావతి**

**పరకాల, సెప్టెంబర్ 28, (ప్రజా జ్యోతి):** బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించగా జిల్లాలోని మహిళా నాయకురాలు పాల్గొన్నారు. పరకాల నుండి బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, పరకాల మహిళ నాయకురాలు ఆటపాటలతో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.



# సోమవారం రోజునే బతుకమ్మ పండుగ నిర్వహించుకోవాలి

**తెలంగాణ అర్చక సమాఖ్య నుండి గంగు ఉపేంద్ర శర్మ**



**హనుమకొండ, సెప్టెంబర్ 28 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పండుగగా భావించే బతుకమ్మ సంబరాల నిర్వహణపై తెలంగాణ అర్చక సమాఖ్య తరఫున హనుమకొండలో ఆదివారం మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగకు శాస్త్ర సంబంధం లేదని, ఇది కేవలం ఆచారాలకు సంబంధించిన పండుగ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆచార ప్రకారం పండుగ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ జరుపుకోవాలని, అందుకే ఈ ఏడాది సోమవారం రోజునే రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. అర్చక సమాఖ్య తరఫున గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ శాస్త్రోక్తమైనది కాదని అందరికీ తెలిసిందే. ఇది తెలంగాణ సాంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక పండుగ. కాబట్టి తొమ్మిదవ రోజే సద్దుల బతుకమ్మ జరగాలి. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు సోమవారం రోజుకే చేపట్టాలి" అని విజ్ఞప్తి చేశారు. అలాగే, పండుగ సందర్భంలో భక్తజనాల రాకపోకలు సౌకర్యవంతంగా ఉండేలా రవాణా సౌకర్యాలు, పబ్లిక్ ప్లేసుల్లో విద్యుత్ దీపకాంతులు, భద్రతా చర్యలు, పుష్కరాణులు మరియు చెరువుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సమాఖ్యకు చెందిన పలువురు అర్చకులు పాల్గొన్నారు.

# ఘనంగా శారద స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 25 సంవత్సరాల తర్వాత చదువుకున్న పాఠశాల తరగతి గది జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 28 (ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట లో గల శారద విద్యా నిలయం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 2000-2001 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులంతా ఒకచోట చేరి తమ తరగతి గది జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మినేని భూపాలరావు మరియు ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువా మెమెంటోతో ఘనంగా సత్కరించారు. పదవ తరగతి పూర్తయి పాతిక సంవత్సరాలు గడిచిన సందర్భంగా తమ పూర్వజ్ఞాపకాలను విద్యార్థులు వ్యక్తపరిచారు. ఒకరు నొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలను తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా సంబరంగా గడిపారు. మున్ముందు బాల్య మిత్రులకు ఆపదలో చేదోడు వాదోడుగా ఉంటామని ఈ సందర్భంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో సుమారు 40 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సువర్ణ దుర్గ మాతకి భక్తులచే ఘనంగా పూలంగి సేవ

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్28, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణములో దరూర్ కోదండ రామాలయం ప్రాగణంలో దసరా నవరాత్రులలో సందర్భంగా ప్రాంగణంలో నెలకొలిపిన అమ్మవారి విగ్రహానికి దీక్ష భవానిలచే భక్తులచే 7వ రోజున శుభకరి మాతకి పూలంగి సేవను ఘనమగా నిర్వహించారు. ఈ పూలంగి సేవ విశిష్టత ని వివరిస్తూపూలంగిసేవ అంటే దేవుడిని లేదా అమ్మవారిని పువ్వులతో అలంకరించే పూజ లేదా ఉత్సవం. ఇది ఒక రకమైన అలంకరణ సేవ, ఇక్కడ అమ్మ వారికి పూలను అలంకరణగా ఉపయోగిస్తారు. పూలంగి అంటే పువ్వులతో కూడిన అలంకరణ. సేవ అంటే పూజలేదా సేవారూపమైన కార్యం ఈ సేవలో,దేవుని విగ్రహాన్ని లేదా ఉత్సవ మూర్తిని పువ్వులతో అందంగా అలంకరిస్తారు. ఇది భక్తులు దేవుని పట్ల తమ భక్తిని, ప్రేమను వ్యక్తపరిచే ఒక పద్ధతి అని సమితి సబ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో సువర్ణ దుర్గ సేవ సమితి సభ్యులు ,భవాని దీక్ష పరులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో కొనసాగుతున్న దసరా నవరాత్రి వేడుకలు..

**సూర్యప్రభ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు**

**కోరుట్ల సెప్టెంబర్ 28 ప్రజాజ్యోతి**



కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఉత్సవమూర్తులకు ధనధాన్యాల వృద్ధి కొరకై పండ్లతో అభిషేకం నిర్వహించారు అనంతరం శ్రీ సూక్తం లక్ష్మీ హెూమం సముద్రాల శ్రీరామా చార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు ఇట్టి హెూమంలో పాల్గొన్న వారికి వ్యాపార అభివృద్ధి కుటుంబ సమస్యలు మానసిక చింతలు తీరి సుఖసంతోషాలు కలుగుతాయన్నారు సూర్యప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చేందుకు పట్టణ పురవీధుల గుండా వేంచేగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు ఇట్టి స్వామి వారిని దర్శించుకుంటే శక్తి బలప్రాప్తి లభిస్తుందన్నారు ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ ఎలిశెట్టి భూమారెడ్డి ముత్యాల గంగాధర్ ఇల్లెందుల వెంకట్రాములు పడాల వెంకటేశ్వరరావు చౌటుకురి అంజయ్య చిలుక గంగాధర్ భూమయ్య మహేష్ ఆలయ ప్రధానార్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పేరంబదూరి శ్రీనివాసచారి యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు శ్రీకాంతాచార్యులు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన ధర్మకర్తలు ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్, సెప్టెంబర్ 28,ప్రజా జ్యోతి**




జగిత్యాల రూరల్ మండలం పోలాస పొలేష్వేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తలు ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మెన్ దామోదర్ రావు, మాజీ ఎంపీపీ పాలేపు రాజేంద్ర ప్రసాద్,ధర్మకర్తలు భారతపు భూమన్న,అనుపురపు సత్యనారాయణ,మర్రిపెల్లి కొండల్ రావు,రంగు రాజయ్య,కొండపల్కల వినీత,డా.పుట్ట నాగరాజు,అర్చకులు రామోజ్వల గోవర్ధన్,మాజీ సర్పంచ్ లు చిర్ర నరేష్ ,మేళ్ల శంకర్, మాజీ ఎంపిటిసి దమ్మ సురేందర్ రెడ్డి, జయరాం సురేష్, రామ్ శంకర్, ఆరె భూమయ్య,మాజీ ఉప సర్పంచ్ మహేష్,గంగన్న, గాదె శ్రీను భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.